## ఆత్మసంభంధమైన కట్టడపురాయి నెం: 131.

# దీనత్వపు ఆర్యతో, క్రీస్తును, వాక్యమును స్వీకరించుము!

## With the Spirit of Meekness, Receive Christ, the Word!)

యాకోబు 1:19-21, "నా ప్రియ సహోదరులారా మీరీ సంగతి ఎరుగుదురు. గనుక ప్రతిమనుష్యుడు వినుటకు వేగిరపడువాడును, మాటలాడుటకు నిదానించు వాడును కోపించుటకు నిదానించు వాడు నైయుండవలెను. ఎందుకనగా నరుని కోపము దేవుని నీతిని నెరవేర్చదు. అందు చేత సమస్త కల్మషమును, విజ్జృంభించుచున్న దుష్టత్వమును మాని, లోపల నాటబడి మీ అత్మలను రక్షించుటకు శక్తిగల వాక్యమును సాత్వికముతో అంగీకరించుడి."

మనము కలిగియున్న అత్యంత నిష్కపటమైనది, గొర్రె పిల్ల అని నేననుకొంటాను. దేవుడు యేసుక్రీస్తును గుర్తింపచేయగోరినపుడు, ఆయన ఆయనను ఒక గొర్రెపిల్లగా గుర్తింపచేశాడు. (మత్తయి 3:13-17), మరియు ఆయన తన్ను గుర్తింప చేసుకొనగోరినప్పుడు, ఒక పక్షిగా, 'ఒక పావురముగా ఆయన తన్ను తాను గుర్తింప చేసుకొన్నాడు. పావురము పక్షిజాతి అంతటిలో అత్యంత శుద్ధమైన, అత్యంత నిష్కపటమైన పక్షియై యున్నది, మరియు గొర్రెపిల్ల జంతుజీవ మంతటిలో అత్యంత నిష్కపటమైన, శుద్ధమైన జంతువైయున్నది.

యోహాను చేత యేసు బాప్తిస్మము పొందియున్నాడు, మరియు బైబిలు చెప్పింది. దేవుని యొక్క ఆత్మ పావురమువలె దిగివచ్చుటను అతడు చూశాడు. (యోహాను 1:29-34) అందుచేత అది ఒక తోడేలుయై యుండి, లేక అది ఏయితర జంతువై యుండి యున్నా పావురము యొక్క స్వభావము, తోడేలు యొక్క స్వభావముతో ఐక్యమయ్యేది కాదు. అలాగునే పామువరము యొక్క స్వభావము, గొర్రెపిల్లతో కాక ఏయితర జంతువుతో ఐక్యమయ్యేదికాదు. ఆ రెండు స్వభావములు ఏకమైనపుడు, అప్పుడు అవి ఒక దానితో ఒకటి సమ్మతించగలవు. ఇప్పుడు మీరు ముందు నిర్ణయాన్ని చూస్తారా? అది వచ్చినపుడు, అది ఒక గొర్రెపిల్లయై యున్నది. అది ఒక గొర్రెపిల్లగా పుట్టి యున్నది. అది ఒక గొర్రెపిల్లగా పెంచబడి యున్నది. అందుచేత, ఆ విధమైన నిజమైన ఆత్మ మాత్రమే, వాక్యమును స్వీకరించగలదు,

అది క్రీస్తును స్వీకరించగలదు, మిగిలిన వారందరూ ప్రయత్నము చేస్తారు, దానిని పొందుటకు ప్రయత్నము చేస్తారు, దేవుని యొక్క ఆత్మను ఒక తోడేలు పై యుంచితే చూడండి, అది కోపపడుతుంది. చెడ్డగా, హీనంగా ప్రవర్తిస్తుంది, అది అక్కడ నిలువలేదు. అది అక్కడ ఉండదు. పరిశుద్ధాత్ముడు తిన్నగా ఎగిరిపోతాడు. అది దానిని చేయలేదు అది ఒక గొర్రెపిల్లగా. కాకుండా, ఒక వేళ పావురము దిగివచ్చి యుంటే దానికి బదులుగా మరొక జంతువై అదియుంటే? అది త్వరగా ఎగిరి పోవుటకు తీసుకొని వెనుకకు వెళ్ళిపోతుంది. చూడండి? కాని ఆయన ఐక్యమయై స్వభావమును ఆయన కనుగొన్నప్పుడు అది సరిగ్గా ఒక్కటిగా లి మారుతుంది. ఆలాగయితే పావురము గొర్రెపిల్లను నడిపించింది, గమనించండి, అది గొర్రెపిల్లను కసాయి వాని యొద్దకు నడిపించింది (యెషయ 53:7). ఇప్పుడు, గొర్రెపిల్ల పావురమునకు విదేయతగా యున్నది (ఫిలిప్పీ 2:5-11) అది ఎక్కడికి నడిపించినప్పటికి లెక్కకాదు, అది వెళ్ళుటకు సిద్ధమైనది.

ఈ రోజున నేను ఆశ్చర్యపోతాను, ఒక సంపూర్ణముగా లోపరచబడిన జీవితమునకు ఆయనకు సేవ చేయుటకు దేవుడు మనులను నడుపుచున్నప్పుడు (రోమా 8:36-37), నేను. ఆశ్చర్యపోతాను, మన ఆత్మలు కొన్నిసార్లు, తిరుగుబాటు చేయకపోతే, ఒక వేళ అలాగున చేస్తే, మనము గొర్రె పిల్లలమా అని నేను ఆశ్చర్య పోతాను? ఒక గొర్రెపిల్ల విధేయతగా యుంటుంది.

గొర్రెపిల్ల తన్ను బలి అర్పించుకొనేదిగా యుంటుంది. అది తన అంతటతాను నాది అని చెప్పుకోదు. దానిని క్రింద పందుకొనబెట్టి, దాని నుండి బొచ్చును తీయ వచ్చును. అది ఒక్కటి మాత్రమే అదికలిగియున్నది. దానినిగూర్చి అది ఏమియు చెప్పదు సరిగ్గా అది తనకు కలిగిన సమస్తమును త్యాగము చేస్తుంది. అది ఒక గొర్రె పిల్లయై యున్నది. అది దాని కున్న సమస్తమును, అది కలిగి యున్నదంతయు ఇచ్చి వేస్తుంది.

ఆ విధముగానే ఒక నిజక్రైస్తవుడున్నాడు. తమ్మును తాము త్యజించుకొని అర్పించుకొనుట (స్వార్ధ త్యాగము చేయుట. తె.తే. దారుడు) ఈ లోకమును గూర్చి ఏమియు చింతించక పోవుట, అయితే తమకు కలిగిన సమస్తమును దేవునికి ఇచ్చి వేయుట (1)

ఒక గొర్రెపిల్ల ఎంత సాధువుగా యుంటుందంటే, అది నడిపించబడగలదు. ఆకారణమును బట్టియే దేవుడు, క్రీస్తును ఒక గొర్రెపిల్లగా మరియు తన్నుతాను ఒక పావురముగా చూపించుకొన్నాడు. యొరానునది యొద్ద యోహాను యేసుకు బాప్తిస్మమిచ్చిన దినమున, అతిగొప్ప సంఘటనతో ఒకటి ఎన్నడైన సంభవించినది. అక్కడే అది సంభంవించినది. గమనించండి, ఎంత రమ్యముగా యున్నదో! గొర్రెపిల్ల, భూమి మీదయున్న జీవులన్నిటిలో అతి సాధువైనది, మరియు పావురము ఆకాశ పక్షులన్నిటిలో అతి సాధువైనది, ఇప్పుడు, ఆ విధానములోనే అవి. ఎన్నడైనా బక్కపర్చ బడగలవు. ఆ మార్గములోనే పావురము ఎన్నడైనా గొర్రెపిల్ల మీదకు రాగలదు. ఇప్పుడు పావురము క్రిందికి దిగి వచ్చినపుడు, యోహాను చూసి అన్నాడు, "ఇదిగో లోక పాపమును మోసి కొనిపోయే దేవుని గొర్రెపిల్ల" (యోహాను 1:29-33) యోహాను అన్నాడు. "దేవుని యొక్క ఆత్మపావురము వలె, ఆయన మీద నిలిచి యుండుటకు వచ్చుటను నేను చూసి యున్నాడు". హల్లెలూయ అక్కడే నీవున్నావు, పావురము మరియు గొర్రెపిల్ల ఒక్కటిగా ఐక్యమైనవి. అప్పుడు దేవుడు మానవుడు ఒక్కటై యున్నారు. అప్పుడే ఆకాశము మరియు భూమి ఒక దాని "నొకటి హత్తు కొన్నవి. హల్లెలూయ! అప్పుడే దేవుడు శరీరధారియై దానిని తెచ్చాడు (1 తిమోతి 3:16) అదే, దేవుడు ఆత్మయొక్క రూపమునుండి క్రిందికి దిగివచ్చి, మానవుడిగా చేయబడి మనమధ్య నివశించాడు. అప్పుడే నిత్యత్వము ఒక దానినొకటి హత్తు కొన్నది.

ఆ సమయములోనే ఆదాము యొక్క పడిపోయిన సంతతి మరియు యెహోవా, ప్రతిదూత ఏకమై వచ్చినవి. యోహాను యేసుకు బాప్తిస్మమిచ్చిన ఆగొప్ప జ్ఞాపకార్ధ దినమున దేవుడు మరియు మనిషి ఒక్కటయ్యారు. ఇప్పుడు, అది ఒక తోడేలైయుంటే ఏమయ్యేది?

యోహాను యేసునకు (గొర్రెపిల్లకు బాప్తిస్మమిచ్చిన దినమున, యోహాను అన్నాడు. అక్కడ దేవుని యొక్క సాధువు వస్తుంది. ఇదిగో లోక పాపమును మోసికొనుపోవు దేవుని యొక్క గొర్రెపిల్ల (యోహాను 1:29) యోహాను బాప్తిస్మమిచ్చినపుడు, ఆయన నీళ్ళలో నుండి బయటకు వెళ్ళగా, దేవుడు, పరిశు ద్ధాత్మ పావురమువలె, ఆయన మీదకు దిగివచ్చి ఆయనలో నివశించెను, ఆమెన్, ఆయనలో నివసించెను.

అది ఈ ప్రపంచము ఎన్నడైనా చూచియున్న మరియు చోడబోవు అరిగొప్ప సంఘటనమై యున్నది. చివరకు క్రీస్తు మరియు సంఘము తిరిగి ఒక్కటిగా ఐక్యమైనారు. ఆ సమయములోనే దేవుడు మరియు మనిషి ఒకటైనారు, భూమ్యాకాశములు హత్తుకొన్నవి. ఒకదానితో ఒకటి ముద్దుపెట్టు కొన్నవి, మరియు శాశ్వితముగా పాపపు ప్రశ్న పరిష్కరించబడింది. (2కొరింధీ 5:17-19) అప్పుడే గొర్రెపిల్ల మరియు పావురము ఒక్కటిగా ఏకమైనవి. అదే ఎన్నడైనా చేయబడిన అతిగొప్ప సమాధానపడుట, అప్పుడే దేవుడు మరియు క్రీస్తు ఒక్కటిగా ఐక్యమైనారు. స్నేహితుడా, నేను ఒక సంగతిని చెప్పనియ్యి, మనము దేవుని గొర్రెపిల్లలము "ఆయన మనలను గొర్రెలుగా పోల్చాడు (యోహాను 10:1-30) - (3)

ఒక యవ్వనస్థుడు వచ్చుట యోహాను చూశాడు. అతడు అగ్ని స్థంబాన్ని చూశాడు, పావురము ఆకారములో పరలోకము నుండి దిగివచ్చుట చూశాడు, ఒక స్వరము మాట్లాడుచున్నది. "ఈయన నా ప్రియ కుమారుడు, ఈయన యందు నివసించుటకు నేను ఆనందించుచున్నాను". యోహాను అన్నాడు, "అరణ్యములో నాతో ఆయన మాట్లాడి యున్నాడని నేను నొద్దకాదు, ఆయనన్నాడు, ఎవని మీద ఆత్మదిగివచ్చి, " సాక్షమిస్తాను", వేదాంత పాఠశాల నిలుచుటను నీవు చూస్తావో ఆమెన్, ఆయనే పరిశుద్ధాత్మలోను అగ్నిలోను బాప్తిస్మమిస్తాడు.

(యోహాను 1:33) అది సత్యమైయున్నదనుటకు నేను సాక్షిని". (మత్తయి 3:11-12). అది ఏమైయున్నది? మెస్సీయా మాట్లాడుటకు సిద్ధముగా యున్నాడని ఆ ప్రవక్త సాక్ష్యమై యున్నాడు. మెస్సీయా ఏమైయున్నాడు? మెస్సీయా వాక్యమై యున్నాడు. సంపూర్ణతలో, ఆయన దైవత్వము యొక్క సంపూర్ణతయై యున్నాడు (కొలస్సీ 2:9-10), ప్రవక్తలు ఒక చిన్న మిణుగుడు వెలుగైయున్నారు. కాని ఆయనలో వెలుగంతయై యున్నది. ఈ మెస్సీయాలో యుండి యున్నది. ఏలయనగా ఆయన ప్రత్యక్ష పర్చబడిన దేవుడై యున్నాడు, ఇమ్మాను మేలుగా వచ్చాడు. దేవుడు మన మధ్య మానవ శరీరములో యున్నాడు. (మత్తయి 1:22-25) (4)

ఆ సమయములో తండ్రి ఆయనయందు నివశించలేదు. ఏలయనగా ఆయనకు బాప్తిస్మము ఇచ్చిన దినమున ఆయన మీదకి వాచ్చాడు (5) లేఖనాను సారముగా మాట్లాడుచున్నాను. యోహాను బాప్తిస్మమిచ్చిన సమయములో పరిశు ద్ధాత్ముడు ఆయన మీదికి వచ్చాడు. మరియు ఆయన అభిషేకించబడిన మెస్సీయగా

మారాడు..... ఇప్పుడు గుర్తుంచుకోండి, ఆయన జన్మించినప్పుడు, ఆయన దేవుని కుమారుడై యుండెను. ఆయన దేవుని యొక్క కన్యకకు జన్మించిన కుమారుడు (యోహాను 1:16-18, యెషయా 7:14), అయితే ఆయన మెస్సీయగా మారినపుడు, ఆసమయములో పరిశుద్ధాత్ముడు ఆయన మీదకు వచ్చియున్నాడు ఏలయనగా, "మెస్సీయా, "అనగా భావము, అభిషిక్తుడు", చూడండి? పరిశుద్ధాత్ముడు ఆయన మీదకు వచ్చినపుడు, 'ఆయన అభిషిక్తుడై యున్నాడు (యోమాను 1:40-42) (6)

దేవుడు మరియు పావురము, నేను ఎలా తలంచియున్నానో- పావురము ఎంతో ప్రియమైన పక్షి-దేవుడు మానవాళితో ప్రేమను చేయగోరాడు..... ప్రేమించబడవలెనని దేవుడు కోరాడు. దేవుడు నిన్ను ప్రేమించగోరాడు. "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా తన అద్వితీయ కుమారునిగా పుట్టినవాని యందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యం జీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను" (యోహాను 3:16). ప్రభువు స్తుతించబడును గాక! అలాగైతే దేవుడు, ప్రేమను చేయగోరుచున్నాడు. ఏదో ప్రేమించబడేదిగా యుండాలని, ఆయన తయారు చేయవలసి యుండెను. ఆయన వలె సాధువుగా దేనినో ఆయన తయారు చేయవలసి యుండెను ఆయన సొంత స్వభావము ప్రకారము ఆయన దేనినో తయారు చేయవలసియుండెను.

నీ స్వంత స్వభావమునకు వేరుగా యున్నదానిని దేనినీ నీవు ప్రేమించలేవు ప్రేమించుట ప్రేమతో ఐక్యమైయున్నది. భార్య మరియు భర్త, ఒకరినొకరు ప్రేమించవలసి యున్నది. వారు ఎన్నడైనా ఒక హెూదాను చేయవలసియున్నట్లైతే, కుటుంబము ఒకరి నొకరు ఎ ప్రేమించవలసియున్నది, వారు ఎన్నడైనా ఒక హోదాను చేయవలసి యున్నట్లైతే, మీరు ప్రతిచోట వెదకండి, నిన్ను ప్రేమించే ఒక బాలికను వెదుకుము, ఆమెయు వెతుకుతుంది, ఆమె ప్రేమించగలిగే ఒక భర్తను కనుగొనుటకు ఆయనను ప్రేమించు ఒక ఆత్మను కనుగొనుటకు, దేవుడును వెదకుచున్నాడు. కాబట్టి ఆయన తన్నుతాను ఈభూమి మీద ఒక సాధువైన పావురముగా మరియు ఒక గొర్రెపిల్లగా చూపించుకొన్నాడు.

ఆయన ఎంత సాధువుగా యున్నాడో, ఆయన ఎల్లప్పుడు తనకై తానుగా ఏదిచేయుటకు ప్రయత్నము చేయలేదు, తనలోతాను సమృద్ధిగా యుండుటకు ప్రయత్నము చేయలేదు. ఆయన అన్నాడు. "నా తండ్రి నాకు చూపించువరకు నేను ఏదియు చేయను మరియు తండ్రినాలో జీవించుచున్నాడు", (యోహాను 5:19)

ఇప్పుడు, గొర్రెపిల్లను గూర్చి మరొక విషయము ఏమనగా గొర్రెపిల్ల దానియొక్క హక్కులను అప్పగించుటకు ఇష్టపడుతుంది. ఇప్పుడు, మనము గొర్రెపిల్లలుగా యుండాలని దేవుడు కోరుచున్నాడు, కాని అనేకసార్లు మనము మనహక్కులను అప్పగించుటకు ఇష్టపడము," " మంచిది, నాకు హక్కులున్నవి, బ్రెనోం సోదరుడా". అది సత్యమే, కాని నీవు నీయొక్క హక్కులను వదులు కొనుటకు ఇష్టపడతావా? దేవుడు నిన్ను నడపగలుగునట్లు, నీవు నీ హక్కులను దేవునికి ఇచ్చుటకు ఇష్టపడతావా? అధిక సంఖ్యలో ఈ రోజు మనసంఘములో యున్న ఇబ్బంది అదియే, మనము తప్పక గొర్రెపిల్లలుగా యుండవలసి యున్నది. మనము సమస్తముగా యుండుటకు మారాము, గొర్రెపిల్లలుగా తప్ప. మరియు ఆ కారణమును బట్టియే మనకు ఆ వైఖరి వచ్చిన వెంటనే, పరిశుద్ధాత్ముడు ఆమె ఎరుగుటను తీసుకొని వెళ్ళిపోతాడు. దేవుని యొక్క గొర్రెపిల్ల, తోడేలువలె కోపముతో పళ్ళు కొరికి వెంటనే లేక సాధువైన పావురము, అను మతించబడని కార్యము చేయుటకు వ్యతిరేకముగా ఏదైనా చేసిన వెంటనే, పావురము దాని ఎగురుటను తీసుకొంటుంది. అది ఒక నిమిషములో ఎగిరిపోతుంది.

ఆ కారణమును బట్టియే ఈ రోజు, పెంతుకొస్తు సంఘముతో యున్న చిక్కు ఏమిటో అని ఆశ్చర్యపడుచున్నాము. దానికి కారణము ఏమనగా మనము భిన్నమైన స్వభావమును తీసుకొనియున్నాము. మనము ఎలాంటి స్వభావమును తీసుకొని యున్నామనగా, "మా హక్కులు మాకు కావాలి. మేము సరియైనది అని ఎరిగిన దానిని మేము చేస్తాము". మనము అట్లు తలబిరుసుగా మారతాము. మనము కోపమును రానిస్తాము. మనము స్వార్థమును లోనికి రానిస్తాము. ఒక గొర్రెపిల్ల తన సొంత బొచ్చును కలిగియుంటుంది. అది అతని హక్కు వారు ఎగొర్రెపిల్లను తీసుకొని రాళ్ళమీద పడవేసి, దానికాళ్ళు కట్టి వేస్తారు. అది ఎన్నడూ కాళ్ళు తున్నకొనడు అది ఎన్నడూ వాదించదు. అది గొర్రెపిల్లయైయున్న కారణమున, నీవు దాని హక్కులను తిన్నగా దూరముగా తీసివేశావు. అది ఏమియుచేయలేదు. ఏలయనగా అది దానియొక్క స్వభావము. "అయితే ఒక్కసారి క్రైస్తవ మార్గమును తాకగానే అది ఒక గొర్రెపిల్లయో లేక ఒక మేకయో నీవు కనుగొంటావు. అతడు ఏమైయున్నాడో నీవుకనుగొంటావు, ఒక్కసారి అతనిని అతనినిపైకి తాకండి.

ఆకారణమును బట్టియే మన సంఘములు, అవియున్నట్లుగా ఇప్పుడున్నవి. నీకు ఏహక్కును లేదు. నీవు ఒక వెలతో కొనబడ్డావు. ఆ వెల దేవుని కుమారుని యొక్క ప్రశస్థమైన రక్తమైయున్నది (1 పేతురు 1:17-21) నీకు ఏ చట్టపరమైన హక్కులేదు. హల్లెలూయ. నీవు కలిగియున్న హక్కు లేవనగా అది ఇమ్మానుయేలు రక్త నాళముల నుండి తీయబడిన రక్తముతో నింపబడిన ఊటయొద్దకు వచ్చుటయే అక్కడ పాపులు ఆ ప్రవాహము క్రిందమునిగి వారి దోషపు మరకలన్నిటిని పొగొట్టు కొంటారు. అవునండి నీకు యున్న ఒకే హక్కు అదియే, దేవునికి లోపరచబడిన నీ స్వచిత్తము, అప్పుడు, ఇక ముందుకు దేవుడు నిన్ను నడుపుతాడు (కీర్తన 25:8-9)

ఓ, మీరు ఆలోచించండి, "నాకు అంతా బాగా తెలుసంటావు". అవును, నీవు అంతా సొంతగా తయారు చేసుకొన్ని మెదడును కలిగియుంటావు, అది కనీసము దానికై అది పనిచేయలేదు. నీకు గ్రంథములన్నియూ తెలుసు, జవాబులన్నియూ తెలుసు, గ్రీకు మరియు హెబ్రీ భాషలన్నియూ తెలుసు, చివరకు పరిశుద్ధాత్ముడు విశ్రమించుటకు స్థానములేదు. అది సత్యము, అయితే అదినీకు అంతా తెలుసు, అలాగైతే పావురము నిన్ను నడిపించలేదు, కారణము ఎ నీకు అంతాబాగా తెలుసు (ప్రసంగి 3:5-8),

గొర్రెపిల్ల ఏమియు తెలసినట్లుగా చెప్పుకొనదు. అది తప్పక ఎవరితోనో నడిపించబడ వలసియున్నది. మహిమ. అది అంతే దానికి ఏమియు తెలియదు ! ఆమెన్, నేను ఎరిగిన ఒకే విషయమే మనగా, నన్ను రక్షించుటకు క్రీస్తు యేసు చనిపోయాడు (2)

ఒక గొర్రెపిల్లగా యేసు పోల్చబడుట, అది ఎంతరమ్యముగాయున్నది, మరియు దేవుడు పావురముగా యున్నాడు. మరియు పావురము ఒక తోడేలు మీద విశ్రమించదు అతని స్వభావము సరైనదికాదు. అది ఒక కుక్కమీద కూడా విశ్రమించదు అతని స్వభావము సరియైనది కాదు. అతి తప్పక ఒక గొర్రెపిల్ల మీద యుండ వలసియున్నది ఆ విధానములోనే మనము ఉండవలసియున్నాము, మన స్వభావములు గర్జించు సింహమునుండి సాధువైన గొర్రెపిల్లగా మార్పుచెందవలసియున్నది.

మీరు గమనించారా, పావురము గొర్రెపిల్లను నడిపింది? గమనించండి, గొర్రెపిల్ల తనకు కలిగిన సమస్తమును పావురమునకు ప్రాయచిత్తము చేసినది. మరియు చూడండి, పావురము ఆయనను ఎక్కడకు నడిపియున్నదో మనందరి

పాపముల కొరకు సిలువ వేయబడుటకు ఆయనను నడిపింది (2 కొరింథీ. 5:21: కొలస్సీ 1:19-20).

ఇప్పుడు, దేవుడు ఆయన కుమారుని, భూమికి భంధించబడియున్న ఒక అత్యంత శుభమైన, అత్యంత సాధువైన భూమి మీదయున్న జంతువుగా పోల్చియున్నాడు, అయితే దేవుడు ఆకాశములో తన్నుతాను ప్రాతినిధ్యవహించుకొన్నప్పుడు ఒక అత్యంత సాధువైన మరియు అత్యంత శుద్ధమైన ఆకాశపు పక్షి యైన పావురముగా చూపించాడు.

ఇప్పుడు, పావురము ఒక వింతగా నిర్మించబడిన పక్షియైయున్నది. కారణము దాని అలవాట్లను బట్టి, మురికిగా యున్న దేదియు అదితినదు, అది దానిని చేయనే లేదు. కారణము అది దాని కొరకు నిర్మించబడలేదు. ఇప్పుడు, నేను ఎల్లప్పుడు పావురము దేవుని యొక్క సూచనగా నేను మాట్లాడి యున్నాను, మరియు ఒక కాకి ఒక వేషదారికి సూచనగాయున్నది. ఒక కాకి, చచ్చిన శవముపై కూర్చొని పగలంతా కళేబరమున తిని, " మరలా పొలములోనికి ఎగిరి వచ్చి కూర్చొని, పావురముతో గోధుమలను తింటుంది. అయితే పావురము గోధుమలను చక్కగా తినగలదు, కాని అది కళేబరమును తినలేదు. చూడండి? అది దానిని చేయలేదు, అది దానిని అరిగించు కొనలేదు. అది ఎందుకు దానిని చేయలేక పోయినదో నాకు ఆశ్చర్యము కలిగించింది. ఆ రెండూ పక్షులే, ఆకాశపక్షులే, కాని ఎందుచేత? అది వాటి యొక్క నిర్మాణమై యున్నది. ఆ విధానములోనే ఒక నిజమైన క్రైస్తవుడున్నాడు. ఒక సంఘశాఖా క్రైస్తవుడు దేనినైనా తీసుకొనగలడు, కాని ఒక నిజమైన, తిరిగి జన్మించిన క్రైస్తవుడు, లోక సంభందమైన వాటిని తీసుకొనలేదు. అతడు భిన్నముగా నిర్మించబడియున్నాడు. (2 కొరింథీ 5:17) పావురమునకు ఏ విధమైన చేదులేదని నేను కనుగొన్నాను, పావురములో లేదులేదు. కారణము అది అతనికి అవసరములేదు. కాబట్టి అదేవిధముగా ఒక క్రైస్తవునితో యున్నది అతనికి ఏవిధమైన లేదు అవసరములేదు'.

కారణము అతడు దేవుని యొక్క ఆహారమును మాత్రమే తింటాడు (యోహాను 6:32-33, 41-58). అది అరిగించుకొనుటకు చేదును తీసుకొనలేదు. అది ఆహారమును అరిగించుకొనుటకు ప్రేమను తీసుకొంటుంది. చేదు, అది దానితో విభేదిస్తుంది. కాని ప్రేమ ఎల్లప్పుడు స్వీకరిస్తుంది. దేవుని యొక్క వాక్యము.

ఇప్పుడు దానికి చేదులేదు, ఏ చెడ్డదానినైనా తినుటకు దానికి వ్యతిరేకమై యున్నది. అతడు దానిని తిన్నట్లైతే, అది అతనిని చంపివేస్తుంది. కాని అక్కడ

అపాయము లేదు, అతడు దానిని తినడు, కారణము దానికొరకైన ఆకలిదానికి లేదు.

ఆ విధముగానే ఒక నిజక్రైస్తవునితో యున్నది. నీకు తెలుసా, ఒక నిజక్రైస్తవునికి పాపము సహితము అతని మీద ఆరోపించబడదు? దావీదు అన్నాడు. "యెహోవా చేత నిర్దోషిగా ఎంచబడినవాడు దన్యుడు" (కీర్తన 32:1-2), నీవు గొర్రెపిల్ల యొక్క రక్తములో కడుగబడినపుడు (నటించే విశ్వాసము కాదు, కాని నిజముగా గొర్రెపిల్ల యొక్క రక్తము) జరిగిన చేనిని బట్టియూ, దేవుడు నీ మీద ఆరోపణ చెయ్యడు (రోమా 5:9, రోమా 3:23-26) కారణము నీవు రక్తము క్రిందయున్నావు మరియు ఆయనదానినిచూడడు (రోమా 4:6-8) అక్కడ ఒక రక్తపు బలిఅర్పణ యున్నది. ఆయననిన్ను రక్తము (తె॥తా॥ దారుడు ఒక్కటె ద్వారా మాత్రమే చూస్తాడు. అదే జగత్తు పునాధికి ముందు గొర్రెపిల్లయొక్క జీవగ్రంథములో నీ పేరును ఉంచినప్పుడు, చూసినట్లుగానే నిన్ను చూస్తాడు (ప్రకటన 13:8) అంతవరకే ఆయన చూడగలడు, కారణము నీవు ఎన్నడైనా చేసిన సమస్తము నుండి నీవు విమోచింపబడ్డావు. నీవు గొర్రెపిల్ల రక్తములో కడుగబడినావు. అందుచేత నీలో ఏ చేదు లేదు. నీలో అక్కడ ఏ మురికి అలవాటు లేదు ఏలయనగా దానిని గొర్రెపిల్ల రక్తము చేసినది, అక్కడ నీ కొరకు పాపప్రాయ చిత్తము ఉంచబడి, నీ కొరకు ఎ కనిపెట్టుచుండగా, దేవుడు నీపై పాపమును ఆరోపించడు.

"మంచిది" నీవంటావు," బ్రెన్‌హాం సోదరుడా, అది అలాగైతే నాకు చాలినంత స్థలమిస్తుంది. నేను కోరినది నేను చేయగలను". నేను ఎల్లప్పుడు చేస్తాను. కాని ఒక మనిషి యేసు అతని కొరకు ఏమిచేసి యున్నాడో నిజముగా చూసినపుడు మరియు చుట్టూ తిరిగి ఆయనకు వ్యతిరేకమైనది ఏదో చేసినపుడు, అది చూపున దేమనగా అతడు ఎన్నడూ క్రీస్తును స్వీకరించలేదు. ప్రకటన 5:5-6లో, ఆ పెద్దలలో ఒకడు ఏడువకుము: ఇది గోదావీదుకు చిగురైన యాదా గోత్రపు సింహము ఏడు ముద్రలు తీసి ఆ గ్రంథమును విప్పుటకై జయము పొందినని నాతో చెప్పెను. మరియు సింహాసముకును ఆ నాలుగు జీవులకును పెద్దలకును మధ్యను వధింప బడినట్లుండిన గొఱ్ఱపిల్ల నిలిచి యుండుట చూచితిని".

"ఒక గొఱ్ఱెపిల్ల", ముందు ఎందుకు అతడు గొర్రెపిల్లను చూస్తాడు? గొఱ్ఱెపిల్ల తండ్రి సింహాసనము మీద లోపల భటులతో కూర్చొండి యున్నాడు. యోహాను దాని లోపలికి చూడలేక పోయాడు. అతడు కేవలము ఆ నాలుగు జీవులు నిలబడి యుండుట చూశాడు, లేక ఆ నాలుగు కెరూబులు ఆ పరిశుద్ధ స్థలమును కావలి కాయుచున్నవి అతడు దానిని చూచియున్నాడు, కాని దానికి పైగా అవలకు అతడు చూడలేక పోయాడు అక్కడ, అకస్మాత్తుగా ఒక్కసారి అక్కడ ప్రత్యక్ష్యమైనది.... మర్మముగా, ఆకస్మాత్తుగా, అక్కడ ఒక గొర్రెపిల్ల యున్నది.

ఇప్పుడు, దానిని చూపుటకు అది ఒక సహజమైన జంతువుకాదు, గొర్రెపిల్ల ఏలయనగా, అది సింహాసనము మీద కూర్చొన్న వాని కుడి చేతిలో నుండి గ్రంధమును తీసుకొని యున్నాడు. (ప్రకటన 5:5-7) గొర్రెపిల్ల అది చేయలేదు, ఆయన గొర్రెపిల్లయై యున్నాడు. ఆయనే క్రీస్తు మరొక మాటలో ఆయన గుణలక్షణములు సాధువుగా, గొర్రెపిల్లగా దీనముగా యున్నవి.

ఇప్పుడు, గమనించండి, అది గొర్రెపిల్లయైన విమోచకుడు, మొదటిదానివలె ఒక గొర్రెపిల్లయైన విమోచకుడు. దేవుడు ఎన్నడూ మారుడు! ఆమెన్! మొదటి విమోచకుడు గొర్రెపిల్లయై యున్నాడు. ఏదెను తోటలో, అది దేవుని గొర్రెపిల్ల అర్పించబడింది (ఆది 3:21). అది మరలా ఇక్కడ యున్నది. తిన్నగా పైకి ప్రకటన వరకు, అది మరలా ఒక గొర్రెపిల్లయై యున్నది. దేనిని విమోచించుటకు? పతనమైన స్థితిని మరియు పడిపోయిన మానవాళి యొక్క స్వార్ధమును విమోచించుటకు, విమోచించుటకు గొర్రెపిల్ల తిరిగివచ్చింది ప్రారంభములో మనమున్నట్లుగానే, మనలను విమోచించుటకు, దీనిని విమోచించుటకు?

ఎందుకొరకు ఆయన మనలను విమోచించబోవుచున్నాడు? విమోచించబడిన ఏదైనను, అది ఏదో కోల్పోయిన దైయున్నది. అది తప్పిపోయినదై తరువాత తిరిగి వెనుకకు తేబడినది. ఈ గొర్రెపిల్ల దేనియొద్దకు మనలను తిరిగి తెస్తుంది? ఆరంభములో మనము కలిగియున్న సమస్తము నొద్దకు, ఆరంభములో మనము ఏమి కలిగి యున్నాము? నిత్యజీవము, మనము ప్రపంచమునకు వారసులము. మనము జీవమును కలిగియున్నాము, మనము ఎన్నడూ చనిపోము. మనము ఎంఎన్నడూ రోగులము కాము. మనము ఎన్నడూ వృద్ధులము కాము. మనకు ఎన్నడూ ఏచింతలూ లేవు,

అక్కడ ఎన్నడూ సమాధి కార్యక్రమములు లేవు, సమాధులు లేవు. ఏ చెడుగు లేదు. మరణములేదు నెరసిన వెంట్రుకలు లేవు. వంగిపోయిన భుజములు లేవు, ఎడ్పులేదు, చింతించుట ఎ లేదు. మనము నిత్య జీవమును కలిగియున్నాము! భూమి అంతటిపై మనము చట్టపరిధిని కలిగి యున్నాము. భూమి మీద దేవుడై యున్నాము, నడిచి యున్నాము. ఈ చెట్లు ఇక్కడ నిలబడియుండుట బాగుండకపోయినట్లైతే, మనమంటాము, "నీవు ఇక్కడ నుండి పెల్లగించబడి, అక్కడ నాటబడుము, మరియు అది దానిని చేస్తుంది. గాలులు వీచుచున్నవి మరియు గాలులు వీచుటమనకు ఇష్టములేదు. నిమ్మళించుము, నెమ్మదిగా యుండుము", అని మనమంటే, అది దానిని చేస్తుంది. ఆయన ఏమి చేయటానికి వచ్చాడు? దానినంతా తిరిగి మనకు విమోచించుటకు, తిరిగి దానినంతా మనకు ఇచ్చుటకు, ఇప్పుడు ప్రకృతి దానికై అది మూల్గు చున్నది. దేవుని కుమారులు యొక్క ప్రత్యక్షత కొరకు కనిపెట్టుచున్నది. ఏలయనగా దేవుని యొక్క కుమారులు ప్రత్యక్షపర్చ బడవలసి యున్నది. (8)

ఇక్కడ యున్న గ్రంథమువలె, ఈ స్థలములో రెండు పుస్తకములు, ఒక్కటై యున్నట్లుగా మనము మాట్లాడుచున్నాము, జీవగ్రంథము, మొదట జీవ గ్రంథము, నీవు జన్మించినపుడుపైకి వచ్చుచున్నది. అది నీ యొక్క సహజజన్మ కాని తరువాత ఒకప్పుడు ఆ వెనుక ఎక్కడో ఒక చిన్న గోధుమగింజయుండియున్నది. అదే నీవు ఆశ్చర్యపోతావు, "అది ఎక్కడనుండి వచ్చింది? ఈ వింత కార్యము లేమిటి?"

నా కొరకే తీసుకొని నేను దీనిని చెప్పుచున్నాను, నీవు చెప్పబోవు చున్నట్లుగా "విలియం బ్రెన్‌హాం నలుబది సంవత్సరములు క్రితముయున్న, విలియం బ్రెన్హాం, అది ఈ రాత్రి ఆ విలియంబ్రెన్హాం యేనా ? ఆ వెనుక ఎవరో అంటారు." విలియం బ్రైన్‌హాం, వాడు ఒక పచ్చి దుర్మార్గుడు," చూడండి. ఏలయనగా నేను చార్లెస్ మరియు ఎల్లా బ్రెన్హాంకు పుట్టియున్నాను. వారి స్వభావముతో నేను ఒక పాపిని, నేను ఈ లోకములోనికి ఒక అబద్దకుడిగా వచ్చాను, మరియు లోక అలవాట్లన్నియూ తిన్నగా నాలో యున్నవి. కాని అక్కడ అంతరంగములో మరొక స్వభావము కూడా హాజరై యున్నది, ముందుగా నిర్ణయించబడింది, దేవుని ద్వారా అక్కడ యున్నది. ఈ ఒకే శరీరములో, చూడండి, రెండు స్వభావములు అక్కడయున్నవి (9)

నీవు ఈ జీవితములో యున్నంత కాలము, నీవు ఇక్కడ జీవించినంత కాలము నీవు అతుక్కొన్నట్లుగా శరీర స్వభావము నిన్ను బాధిస్తుంది; కాని నీ అంతరంగములో నీవు తిరిగి జన్మించి యున్నావు (1 పేతురు 1:23) నీవు తిరిగి లేపబడినపుడు, నీవు యేసుయొక్క పోలికలో యుంటావు, పాపమంతయు, నీనుండి వెళ్ళిపోయింది, చూడండి? అదీ సంగతి.

చనిపోవుచున్న శరీరములో ఇది చనిపోవుచున్న అత్మయైయున్నది; కాని ఇప్పుడు ఒకేసారి నీవు రెండు శరీరములుగా యుండలేవు. కాని అక్కడ ఒకేసారి రెండు స్వభావములున్నవి. నీవు తిరిగి జన్మించినపుడు, ఒక బిడ్డవలె, నీవు భౌతికముగా పుట్టలేదు, కాని ఏమి సంభవించింది. ఆత్మసంభంధమైన జన్మ నీలోనికి వచ్చింది.

ఆత్మ సంబంధమైన జన్మ నీలో ఎదుగుచుండగా, దేవునిది ఒక పరలోకపు దేహము. ఆ ఆత్మను స్వీకరించుటకు ఎదుగుచున్నది. మరియు జీవము ఈ దేహమును విడిచినపుడు, ఆ శరీరమునకు అది వెళుతుంది. సరిగ్గా దేహము భూమికి హాజరు పర్చబడినప్పుడు, ఆత్మ లోనికి వస్తుంది, ఆత్మ శరీరములో నుండి బయటకు వెళ్ళినపుడు, మన కొరకు అక్కడ “కనిపెట్టుచున్నది”. మన గుడారమైన ఈ నివాసము శిధిలమై పోయినను, మరొకటి ఇదివరకే (2 కొరింధీ 5:1) చూడండి? అదే అది, ప్రజల యొక్క ఆత్మ సంభంధమైన శరీరము (10)

మాప్రియమైన కాపరి, బ్రదర్ నెవిల్కు సహాయము చేయుమని, నేను నీకు ప్రార్థిస్తాను. ప్రభువా, అతనిని సంపూర్ణమైన కృపతో మరియు గ్రహింపుతో తయారు చేయుము, ఆ ప్రకారముఈ నిలువచేయబడిన ఆహారమును దేవుని గొర్రె పిల్లలకు అతడు మేపును గాక. (యోహాను. 21:15-17) ప్రభువా, మానుండి వ్యాధిని దూరము చేయుమని ప్రార్థిస్తాను. అది సంభవించినపుడు, ప్రజలు రోగులైనపుడు, వారి కొరకు ప్రాయశ్చిత్తమును చేయుటకు, ప్రభువైన యేసుయొక్క సర్వసమృద్ధియైన రక్తము, అలిపీఠముమీద హాజరు పర్చబడియున్నదని వారుగుర్తించుదురుగాక, వారు వెంటనే స్వస్థపడాలని నేను ప్రార్థిస్తాను. శత్రువు యొక్క బలమంతటినుండి, వారిని నిరుత్సాహ పర్చుచున్న శత్రువు బలమంతటినుండి మతోద్రేకము తయారు చేయుట

నుండి వారిని కాపాడుము... శత్రువు యొక్క శక్తులన్నిటిని దూరము చేయుము. ప్రభువా, నీ వాక్యమునకు మమ్మును శుద్ధిచేయుము (హెబ్రీ 13:12) ప్రభువా, దానిని దయచేయుము. (11)

| Reference:

[1] "Token" (63-0901M), par. 58-66
[2] "The Church and its Condition" (56-0805), par 33, 36-44, 97-99
[3] "God making His Promise" (56-1209A), par. 40-41.
[4] "The Voice of the Sign" (64-0313), par. 99-102
[5] * Paradox (64-0206B), par 282.
[6]“““"Possessing the Enemy's Gates" (59-1108), par 79
[7]"On the Wings of a Snow - White Dove" (65-1128E), Par
[8] "Revelation chapter5, part2" (61-0618), par 88-94 40-51
[9] "Communion" (65-1212), par. 44-45
[10] "Questions & Answers" (64-0830), par 31, 58
[11] "The Seventh seal" (63-0324E), par, 370

Spiritual Building Stone No. 11 (new 2016) from the Revealed Word of this hour, compiled by: Gerd Rodewald, Friendenstr. 69, D-75328 Schomberg. Germany, www.biblebelievers.de,

There's Coming one with a message that's straight on the Bible, and quick | work will circle the earth. The Seeds will go in newspapers, reading material, until every predestinated seed of God has heard it.

(Bro. Branham in "Conduct-Order-Doctrine",pg.724).

Daniel Kattupalli
(PO) Kuntamukkala, (Via) G.Konduru,
Krishna Dist, A.P.,Pin - 521 230, Cell: 7337055758